నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

సోమవారం 9 అక్టోబర్ 2023
MONDAY, OCTOBER 9, 2023
SURYAPET
పేజీలు PAGES : 12




చివ్వెంల : ఐలాపురం వద్ద బాలికల గిరిజన గురుకుల విద్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

# విద్యతోనే జీవితానికి వెలుగులు

సీఎం కేసీఆర్ కృషితోనే విద్యారంగం అభివృద్ధి

కార్పొరేట్‌కు దీటుగా సర్కారు బడులు

మన ఊరు-మనబడితో స్కూళ్లకు కొత్త రూపు

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

చివ్వెంల మండలం ఐలాపురం వద్ద బాలికల గిరిజన గురుకుల విద్యాలయం ప్రారంభం

3లో..

స్వరాష్ట్రంలో విద్యారంగం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని, సీఎం కేసీఆర్ విద్యకు ప్రాధాన్యం ఇచ్చి సర్కారు బడులను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి చివ్వెంల మండలం ఐలాపురం క్రాస్ రోడ్డు వద్ద రూ.4.2 కోట్లతో నిర్మించిన తెలంగాణ బాలికల గిరిజన గురుకుల కళాశాల, పాఠశాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే, అంబేద్కర్, సంత్ సేవాలాల్ వంటి మహనీయుల ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారన్నారు. మన ఊరు-మన బడితో సర్కారు బడులు కొత్తగా మారాయని, విద్యార్థులకు నాణ్యమైన చదువుతోపాటు టిఫిన్, మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని తెలిపారు. దేశంలోనే అత్యధిక గురుకులాలు కలిగిన రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు.

– చివ్వెంల, అక్టోబర్ 8

# సూర్యాపేటకు మరిన్ని నిధులు

మహిళా పాలిటెక్నిక్ కళాశాలకు రూ.25 కోట్లు విడుదల..

జీఓ జారీ

సీఎం కేసీఆర్ మరో హామీ అమలు

మంత్రి జగదీశ్‌రెడ్డి చొరవతో అభివృద్ధి పరుగులు

3లో..



సూర్యాపేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనం

సూర్యాపేటకు నిధుల వరద పారుతున్నది. ఇప్పటికే వేల కోట్ల రూపాయలతో అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్న జిల్లా కేంద్రానికి ప్రభుత్వం ఎప్పటికప్పుడు అవసరానికి సరిపడా నిధులు విడుదల చేస్తున్నది. తాజాగా మహిళా పాలిటెక్నిక్ కళాశాలతోపాటు హాస్టల్ భవనాల నిర్మాణం కోసం రూ.25 కోట్లు మంజూరు చేసింది. ఈ మేరకు జీఓ జారీ అయ్యింది. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల సూర్యాపేట పర్యటనకు వచ్చిన సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ అమలయ్యాయి. మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి చొరవతో పట్టణ రూపురేఖలు మారిపోతున్నాయి. తొమ్మిదేండ్లలో ఎవరూ చేయని విధంగా జరిగిన అభివృద్ధి చూసి ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ సర్కారుకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

– సూర్యాపేట, అక్టోబర్ 8 (నమస్తే తెలంగాణ)

దళితుల గౌరవం పెంచేందుకే

# దళిత బంధు







తిరుమలగిరిలో దళితబంధు లబ్ధిదారుల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్



నల్లగొండలో దళితబంధు లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

పది లక్షల సాయంతో అండగా నిలుస్తున్న ప్రభుత్వం

సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక పథకంపై లబ్ధిదారుల హర్షం

ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండలో దళిత బంధుపై అవగాహన సదస్సు

1,100 మందికి మంజూరు పత్రాల అందజేత

దేశానికే ఆదర్శంగా దళిత బంధు : ఎమ్మెల్యే గాదరి కిశోర్

తుంగతుర్తి, నాగారం మండల దళిత బంధు లబ్ధిదారులకు అవగాహన

5,8లో..

దుబ్బ కాల్వ-కొరటికల్ మధ్య

# హైలెవల్ బ్రిడ్జి

వాగుపై నిర్మించేందుకు రూ.4.4 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

మరో మునుగోడు ఉప ఎన్నికల హామీ అమలు

నెరవేరనున్న రెండు గ్రామాల దశాబ్దాల కల

హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

IVలో..

# బీఆర్ఎస్‌లో చేరికలు



కట్టంగూర్ మండలం కురుమర్తి గ్రామ కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

8లో..

బీఆర్ఎస్‌లోకి ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. ఆదివారం కట్టంగూర్ మండలం కురుమర్తి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. నల్లగొండ పట్టణానికి చెందిన పలువురు ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకొన్నారు.

– కట్టంగూర్/నీలగిరి, అక్టోబర్ 8